సారుకు కారు.. సీఎంఆర్‌పై నొరెత్తరు

- సీఎంఆర్ అక్రమార్కుల నజరానా..?
- కేసులున్న మిల్లులకు బ్యాంక్ గ్యారంటీ లేకుండా ధాన్యం ఇచ్చినందుకేనా?
- హైదరాబాద్‌లో అందించిన రూ.42 లక్షల కారు

సూర్యాపేట, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ) : అక్రమాలకు పాల్పడి కేసులపాలైన మిల్లులకు ఉత్తర్వులు లేకుండానే కోట్లాది రూపాయల ధాన్యం ఇచ్చి సజావుగా వ్యాపారం చేసుకునేందుకుగానూ ఓ సారుకు రూ.42 లక్షల విలువ చేసే కారును నజరానాగా ఇచ్చినట్లు అధికార వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి సీఎంఆర్ కోసం జిల్లాలోని మిల్లులకు తరలించింది. అయితే.. నిబంధనల ప్రకారం మిల్లుల సామర్థ్యానికి మించి, సకాలంలో బియ్యం అందించని, అక్రమాలకు పాల్పడి కేసులు అయిన మిల్లులకు ధాన్యం ఇవ్వకూడదు. కానీ.. నిబంధనలకు నీళ్లు వదిలి పైసలిచ్చిన మిల్లులకు ఆ అధికారి ఇష్టారాజ్యంగా ధాన్యం ఇవ్వడం జరిగిందని విశ్వసనీయంగా తెలిసింది. ప్రస్తుతం జిల్లాలోని మిల్లుల్లో వందల కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యం నిల్వలు ఉండాల్సి ఉండగా దాదాపు 50 శాతం మిల్లుల్లో ధాన్యం మాయమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పుడప్పుడు రెండు, మూడు మిల్లులు తనిఖీ చేయడం.. ఆ వెంటనే ఫోన్‌లో ఆఫర్ అందగానే వెనుదిరగడం రివాజుగా మారిందనే చర్చ వినిపిస్తున్నది. కేసులు నమోదైన మిల్లులకు ధాన్యం ఇచ్చేందుకు కమిషనర్‌కు లేఖ రాస్తే ధాన్యం అప్పజెప్పేందుకు రిజెక్ట్ చేసినప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి గత యాసంగి సీజన్‌లో కోట్లాది రూపాయల ధాన్యం ఇచ్చారు. దీనిపై ర్యాడిఫికేషన్ కోసం అధికారులు కమిషనర్‌కు లెటర్ పెట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కేసులు నమోదైన మిల్లులకు ఎన్ని కోట్ల రూపాయల విలువైన ధాన్యం ఇస్తే అంత బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని కమిషనర్ ఆదేశించినట్లు సంబంధిత అధికారి కార్యాలయం ద్వారా తెలిసింది. అయినప్పటికీ బ్యాంక్ గ్యారంటీ తీసుకోకపోగా మళ్లీ వానకాలంలో కూడా కేసులు ఉన్న మిల్లులకు తిరిగి దాదాపు రూ.70 కోట్ల విలువ చేసే ధాన్యం కేటాయింపు జరిగినట్లు సమాచారం. దీనికిగాను సదరు జిల్లా ఉన్న తాధికారికి ఇటీవల రూ.42 లక్షల విలువ చేసే కారును గిఫ్ట్‌గా ఇచ్చారనే వార్తలు జిల్లా అధికార యంత్రాంగంలో గుప్పుమంటున్నాయి.

ఈ-పరిపాలనతోనే మెరుగైన సేవలు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, ఫిబ్రవరి 2 : ఈ-పరిపాలనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డితో కలిసి జిల్లా ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ-ఆఫీస్, ఈ-పరిపాలన, వెబ్‌ఎక్స్ ద్వారా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రత్యేక అధికారులు ఆకస్మిక పర్యటనలో ప్రజలకు అందుతున్న మెరుగైన సేవలు గుర్తించి వాటిని గ్రాఫ్‌గా తయారు చేసి అందిస్తే ప్రధాన మంత్రి ఎక్సలెన్స్ అవార్డు కోసం పంపనున్నట్లు చెప్పారు. 475 గ్రామ పంచాయతీల్లో జిల్లా స్పెషల్ అధికారులు ప్రతి బుధవారం రెండు లేదా మూడు గ్రామ పంచాయతీలను తనిఖీ చేసి తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి పనులను పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఓ కిరణ్ కుమార్, జడ్పీ సీఈఓ సురేశ్, డీఎఫ్‌ఓ సతీశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్‌సీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా ప్రత్యేక అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎఫ్ఎల్‌సీ(ఫస్ట్ లెవల్ చెక్) నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ 5న ఎఫ్ఎల్‌సీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున ఈవీఎంలు, బీయాలు, సీయాల ఎఫ్ఎల్‌సీ చేయాల్సి ఉన్నదన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోదాములో ఎఫ్ఎల్‌సీ నిర్వహించడం జరుగుతుందని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఆర్డీఓలు కృష్ణయ్య, సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, అబిద్, దేవరశెట్టి సత్యనారాయణ, కోట గోపి పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

వినియోదారులకు మెరుగైన సేవలు అందించాలని బ్యాంక్ సిబ్బందికి కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు. కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఎస్‌బీఐ ఏటీఎంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. త్వరలోనే ఎస్‌బీఐ బ్రాంచ్‌ను ఇక్కడ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఎస్‌బీఐ ఏజీఎం జ్యోతి, ఎల్‌డీఎం బాపూజీ పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాలే ఆగ్రోఫెడ్ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల, ఫిబ్రవరి 2 : అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లో రైతుల ప్రయోజనాలను పెంచడమే ఆగ్రోఫెడ్ లక్ష్యం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆగ్రోఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పెట్టుబడిపెట్టే ఆగ్రోఫెడ్ సంస్థ రైతులకు మంచి లాభాలు చేకూర్చాలన్నారు. నాఫెడ్ వారు వ్యవసాయ ఉత్పత్తిదారులైన రైతులు గ్రూపులుగా ఏర్పడి భారతీయ కంపెనీల చట్టం కింద తమను తాము నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యకలాపాల్లో విత్తనాలు, ఎరువులు, యంత్రాల సరఫరా, మార్కెట్ అనుసంధానాలు, శిక్షణ, ఆర్థిక, సాంకేతిక సలహాలు ఉంటాయని వాటిని సంస్థలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, ఏఓ వికాస్‌పాటిల్, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రవంతి, పశువైద్యురాలు అశిఫాబేగం, ఎంపీటీసీ మార్త అనితాకృష్ణమూర్తి, నాఫెడ్ సంస్థ ప్రతినిధులు, నాయకులు ముక్కాల అవిలిమల్లు, పచ్చిపాల వెంకన్న, పాక అమృతమ్మలు, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నలమాస ఉపేందర్, భూతం చలం పాల్గొన్నారు.

మద్దిరాలలో ఆగ్రోఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

పంటలకు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 2 : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరలను ప్రకటించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర రైతు, కౌలుదారులు సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పాజు సూర్యనారాయణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయనాయుడు, రైతు సంఘం మండలాధ్యక్షుడు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, కట్టెకోల వెంకన్న పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాములు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 2 : వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. శుక్రవారం స్థానిక నల్లాలబావి సెంటర్‌లో బడ్జెట్ పత్రాలను దహనం చేసి మాట్లాడారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని, గ్రామీణ ఉపాధి హామీ పనులను పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని, 100 రోజుల పనిని 200 రోజులకు పెంచి రూ.600 కూలీకై అదనపు నిధులు కేటాయించాలన్న డిమాండ్లను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పట్టించుకోలేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలను ప్రతిపాదించిన మంత్రి పేదల పెన్షన్లు, రేషన్ షాపుల కిచ్చే సబ్సిడీ ఆహార ధాన్యాలను తగ్గించడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గోవింద్, జె.నరసింహారావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బడ్జెట్ పత్రాలు దహనం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

కోదాడలో సబ్ కోర్టు మంజూరు పట్ల హర్షం



స్వీట్లు తినిపించుకుంటున్న న్యాయవాదులు

కోదాడటౌన్, ఫిబ్రవరి 2 : కోదాడలో సబ్ కోర్టును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీఓ నంబర్ 62 జారీ చేయడం పట్ల కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ న్యాయమూర్తులు శ్యామ్‌సుందర్, భవ్యాలతో కలిసి పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున మాట్లాడుతూ.. 15 ఏండ్లుగా న్యాయవాదులు చేస్తున్న కృషికి ఫలితంగా రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల కలను సాకారం చేస్తూ కోదాడ నియోజకవర్గంలో సబ్ కోర్టును నిర్ణయిస్తూ జీఓ జారీ చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గాలి శ్రీనివాస్‌నాయుడు, శరత్ బాబు, సీతారామరాజు, పాషా, రాధాకృష్ణమూర్తి, సుధాకర్‌రెడ్డి, పాలేటి నాగేశ్వర్‌రావు, పగడాల రామచంద్రారెడ్డి, యశ్వంత్, రంగారావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

5న సూర్యాపేట పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 2 : ఈ నెల 5న జిల్లా కేంద్రంలోని సిలోయం వర్షిప్ సెంటర్‌లో జరిగే సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలని నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ మీసాల గోవర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిలోయం వర్షిప్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పాస్టర్స్ ఫెలోషిప్ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేండ్లుగా ఫెలోషిప్ అధ్యక్షుడిగా తనను ఎన్నుకుని సహకరించిన క్రైస్తవ పెద్దలకు, పాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చైర్మన్ మామిడి సాంసన్, కొత్తపల్లి సిల్వి సిలోయం, డి.పాల్, మీసాల ప్రభుదాస్, మరియన్న, జోహర్‌పాల్, పుల్లూరి దానియేల్, లాజర్‌నాయక్, డేవిడ్ రాజు, పూజర్ల సామేల్ కిరణ్, బొడ్డు మత్తయి, యేసురత్నం, కరునాకర్, ఎజ్రా, రమేశ్‌బాబు, ప్రసన్నమార్ పాల్గొన్నారు.



అర్వపల్లి : సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న ఎంపీటీసీ గీతాసురేశ్



మేళ్లచెర్వు : సన్మాన గ్రహీతలతో అధికారులు, ప్రజా ప్రతినిధులు

పాలకవీడు ఇన్‌చార్జి ఎంపీడీఓగా దయాకర్

పాలకవీడు, ఫిబ్రవరి 2 : మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఎంపీఓ దయాకర్ నియమితులయ్యారు. ప్రస్తుతం పాలకవీడు ఎంపీడీఓగా పనిచేస్తున్న వెంకటాచారి గత ప్రభుత్వ హయాంలో పెన్‌పహాడ్‌లో ఎంపీడీఓగా పనిచేస్తూ డిప్యూటేషన్ మీద పాలకవీడు మండలానికి రాగా తిరిగి పెన్‌పహాడ్‌కు బదిలీ అయ్యారు. దాంతో ఎంపీఓగా పని చేస్తున్న దయాకర్‌కు జిల్లా ఉన్నతాధికారులు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలను అప్పగించారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

గుడుగుంట్లపాలెంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గోపాల్

పాలకవీడు, ఫిబ్రవరి 2 : మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో చేపట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎంపీపీ గోపాల్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామంలో రూ.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు బూచిపల్లి వెంకట్‌రెడ్డి, మునగాల భాస్కర్‌రెడ్డి, పుట్టూరి నర్సిరెడ్డి, జితేందర్‌రెడ్డి, మోతీలాల్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నిలిచిన రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్ అవిశ్వాసం ఫలితం

గరిడేపల్లి, ఫిబ్రవరి 2 : మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముప్పారపు రామయ్యపై చేపట్టిన అవిశ్వాస ఫలితం వెల్లడి నిలిచింది. అవిశ్వాసం కోరుతూ తొమ్మిది మంది డైరెక్టర్లు జనవరి 12న జిల్లా సహకార అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించారు. సంఘంలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా అందులో ఒకరు మృతి చెందారు. సమావేశానికి తొమ్మిది మంది డైరెక్టర్లు హాజరుకాగా డీసీఓ అవిశ్వాసానికి సంబంధించి ఎన్నిక నిర్వహించారు. కాగా అప్పటికే చైర్మన్ ముప్పారపు రామయ్య హైకోర్టును ఆశ్రయించడంతో సమావేశంను నిర్వహించి అందుకు సంబంధించిన ఫలితంను మాత్రం ఈ నెల 5 వరకు నిలిపివేయాలంటూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దాని కనుగుణంగా అధికారులు సమావేశం నిర్వహించి ఫలితంను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

8న పోలీస్ వాహనాల పాత సామాను బహిరంగ వేలం

సూర్యాపేట సిటీ, ఫిబ్రవరి 2 : పోలీస్ వాహనాల పాత సామానును ఈ నెల 8న బహిరంగ వేలం వేస్తున్నట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు వాహనాలకు ఉపయోగించిన టైర్లు, ట్యూబులు 113, బ్యాటరీలు 46, ఇతర సామానులకు 8న ఉదయం 11 గంటలకు ఇందిరమ్మ కాలనీలోని ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేలం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వివరాలకు పోలీస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి సురేశ్ 8712686019 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

గర్భిణులకు సామూహిక శ్రీమంతం

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- సీడీపీఓ విజయలక్ష్మి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 2 : గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని ఐదో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణీలకు సామూహిక శ్రీమంతం నిర్వహించి మాట్లాడారు. సూపర్‌వైజర్ సోమమ్మ, అంగన్‌వాడీ టీచర్ ఆకుల రజిని పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న మై హోం ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రావు

వేపలమాధవరంలో పశు వైద్య శిబిరం

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 2 :మై హోం సిమెంట్ ఇండస్ట్రీస్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వేపలమాధవరం గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్లాంట్ హెడ్ ఎన్. శ్రీనివాస్‌రావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సతో పాటు పెరటి కోళ్లు, పెంపుడు కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండల్‌రావు, పశు వైద్యాధికారి ఉషారాణి, మై హోం జీఎం నాగేశ్వర్‌రావు, జగన్నాథరావు, రత్నం, బాలరాజు పాల్గొన్నారు.

తాజా మాజీ సర్పంచులకు సన్మానం

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 2 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు అధ్యక్షతన పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవిందరెడ్డి, తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, వైస్ ఎంపీపీ గాయం గోపిరెడ్డి, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్వపల్లి : పర్సాయపల్లి గ్రామ సర్పంచ్ పుప్పాల శేఖర్, వార్డు సభ్యులను గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీటీసీ రాచకొండ గీతాసురేశ్ శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల భరత్‌రెడ్డి, తోట నర్సయ్య, ఎర్ర నర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

నీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ బాబునాయక్

దివ్యాంగ మహిళల రక్షణకు చట్టం తేవాలి

- భారత దివ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 2 : దివ్యాంగ మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ అన్నారు. దివ్యాంగురాలిపై జిల్లాలోని ఓ కానిస్టేబుల్ అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి, యూత్ అధ్యక్షుడు గుర్రం నరేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మధు, మండల మహిళా ధ్యక్షురాలు నాగమణి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మఠంపల్లి, ఫిబ్రవరి 2 : మండలంలోని బిల్యానాయక్‌తండాలో గల గిలానాయక్ గుడి చుట్టూ సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ బాబునాయక్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శౌరీనాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మోతీలాల్‌నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాముడునాయక్ పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు

- ఎంఈఓ రాములునాయక్

నూతనకల్, ఫిబ్రవరి 2 : ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని ఎంఈఓ రాములునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బిక్కుమళ్ల, మాచనపల్లి, లింగంపల్లి గ్రామాల్లోని పాఠశాలలను తనిఖీ చేసి మాట్లాడారు.

ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి : గోపి

నడిగూడెం, ఫిబ్రవరి 2 : ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపి అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాపురంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేలలో భూసారం పెరుగాలంటే సహజసిద్ధ పద్ధతులైన జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసుకుని వినియోగించాలన్నారు. అలాగే పంటలకు ఆశించే చీడపీడల నివారణ కోసం వేప ఆకుల కాషాయం, వావిలాకు కషాయం తదితర వాటి గురించి వివరించారు. ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని కోరారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

సమావేశంలో మాట్లాడుతున్న సీతయ్య

తుంగతుర్తి, ఫిబ్రవరి 2 : 2020 నాటికి పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఈ నెల 6ను చివరి తేదీగా ప్రభుత్వం ప్రకటించిందని కావునా నూతన ఓటర్లతో పాటు గతంలో ఓటు వేసిన వాళ్లు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు రమేశ్, మాజీ సర్పంచ్ యాకూనాయక్ పాల్గొన్నారు.

అర్వపల్లి : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కోసం అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోవాలని మాల మహా వారియర్స్ జిల్లా అధ్యక్షుడు గండమల్ల ఎల్లయ్య ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు, గ్రాడ్యుయేట్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

నూతనకల్, ఫిబ్రవరి 2 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని చదువుకోవాలని తాళ్లసింగారం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తండు వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు లిటిల్ పెరల్స్ స్కూల్ ఆధ్వర్యంలో రూ.12 వేలతో స్టడీ మెటీరియల్ అందించారు. కార్యక్రమంలో ఖాజా గౌసుద్దీన్, బోగోజు రఘు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

- ఏడీఏ జగ్గునాయక్

మద్దిరాల, ఫిబ్రవరి 2 : యాసంగి వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ జగ్గునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చందుపట్ల గ్రామంలో వరి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. వరిలో ఎక్కువగా మొగి పురుగుల ఉధృతి అధికంగా ఉంటుందని దాన్ని గమనించి నివారించుకుంటే మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. ఆరుతడి పద్ధతిలో సాగుచేస్తే పంట చీడపీడలను తట్టుకుని ఉంటుందని తెలిపారు. అధిక మొత్తంలో నత్రజని వాడకుండా వ్యవసాయ అధికారుల సలహాల పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చని పేర్కొన్నారు.

ఆర్థిక నియమావళికి అనుగుణంగా పని చేయాలి

- సెర్ప్ ఏపీఎం కరుణాకర్

నూతనకల్, ఫిబ్రవరి 2 : స్వయం సహాయక సంఘాలు ఆర్థిక నియమావళికి అనుగుణంగా పని చేయాలని సెర్ప్ ఏపీఎం కరుణాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సంఘాల సమావేశాల్లో లావాదేవీల పారదర్శకతపై చర్చించాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుచాలని సూచించారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. సమావేశంలో సిబ్బంది నాగార్జున రెడ్డి, ముత్తయ్య, మల్లేశ్, సరస్వతి, భాగ్యలక్ష్మి, గీత పాల్గొన్నారు.

4న ఉమ్మడి జిల్లా చెస్ టోర్నమెంట్

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 2 : జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న జిల్లా కేంద్రంలోని కిరాణా మార్చంట్స్ అసోసియేషన్ భవనంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్ (బాల బాలికలు అండర్ 9, 11, 13, 15) నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్, కార్యదర్శి ఎల్.సతీశ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఆదివారం ఉదయం 10 గంటల వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఎల్.సతీశ్‌కుమార్ 8555008996, 9394753343 నంబర్లను